

నిడవలూరు కాంగ్రెస్ కార్యకర్తల సభలో పనబాక లక్ష్మి, దేవకుమార్‌రెడ్డి తదితరులు

# ఇంకో ఛాన్సివ్వండి - ఇంకా బాగా పనిచేస్తా!

తాను పార్లమెంటు సభ్యురాలిగా ఎన్నికైన 18 నెలలో తిరిగి ఎన్నికలు వచ్చినందు వల్ల జిల్లాను అనుకొన్నంతగా అభివృద్ధి చేయలేక పోయానని మాజీ ఎమ్పీ శ్రీమతి పనబాక లక్ష్మి చెప్పారు. 9 తేది దగదర్తిలో ఏర్పాటు చేసిన మండల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈసారి ఎన్నికల్లో తనను గెలిపించి పార్లమెంటుకు పంపితే, జిల్లాలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఎమ్పీగా వున్న స్వల్ప కాలంలో కూడా నియోజక వర్గ అభివృద్ధికి శాయశక్తులా పాటు పడినట్లు తెలిపారు. అల్లూరు మాజీ శాసనసభ్యుడు కె. విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ పూటకో పార్టీ మార్చే ప్రబుద్ధులు కొందరు ఇందిరాగాంధీ కుటుంబాన్ని విమర్శించడాన్ని తప్పు పట్టారు. అల్లూరు ఎమ్మెల్యేగా ఎన్నికైన జక్కా వెంకయ్య నియోజక వర్గ అభివృద్ధికి చేసింది శూన్యమన్నారు. సభలో తాళ్లూరు రమణయ్య నాయుడు, కె. గోపాలరెడ్డి, హరిబాబు యాదవ్, అల్లూరు జడ్పీటిసి సభ్యుడు చలంచర్ల సుబ్బయ్య పాల్గొన్నారు.

**మాజీ ఎమ్పీ లక్ష్మి అభ్యర్థన**

## సోమేశ్వరుని ఆలయంలో చోరీ

అనంతసాగరం మండలం సోమశిల లోని సోమేశ్వరుని ఆలయంలో చోరీ జరిగింది. వందేళ్ల చరిత్రగల ఈ ఆలయం హుండి పగులకొట్టి అందులోని నగదును దోచుకెళ్లారు. హుండిలో ఐదు వేల రూపాయల వరకు నగదు ఉండవచ్చని ఆలయవర్గాలు పేర్కొన్నట్లు కేసు దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ అల్లాబక్షు చెప్పారు.

## కాంగ్రెస్ కార్యకర్తల కొత్త తరహా శిక్షణ

జిల్లాలో మొట్ట మొదటిగా పోలింగ్ బూతుల వారీగా కాంగ్రెస్ కార్యకర్తలకు శిక్షణా శిబిరాన్ని వెంకటగిరిలో 8,9 తేదీలలో నిర్వహించారు. శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ ప్రత్యక్ష పర్యవేక్షణలో సాగిన ఈ శిబిరంలో కార్యకర్తలు మనస్సు విప్పి మాట్లాడడంతో పాటు, గ్రామస్థాయి నాయకులు వ్యవహరిస్తున్న తీరును వెల్లడించారు. ఎన్నిక సమయంలో కార్యకర్తలు ఏ పద్ధతిలో పని చేయాలన్న విషయాన్ని డిసిసి అధ్యక్షుడు సివి శేషారెడ్డి వివరించారు. ఇటువంటి శిబిరాలు జిల్లా అంతటా జరిపితే బాగుంటుందన్న అభిప్రాయాన్ని మాజీ మంత్రి పసల పెంచలయ్య వ్యక్తం చేశారు. మాజీ ఎమ్పీ నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్యే పత్రా ప్రకాశరావు, దేవకుమార్‌రెడ్డి, సునీల్‌కుమార్‌రెడ్డి పలువురు స్థానిక నాయకులు ఈ శిబిరంలో పాల్గొన్నారు.

## అపరిశుభ్రంగా పల్లిపాడు బస్‌షెల్టర్

ఇందుకూరుపేట మండలం పల్లిపాడు గ్రామంలో నాలుగేళ్ల క్రితం రోజ్‌గార్ నిధులు వెచ్చించి ఒక బస్ షెల్టర్ నిర్మించారు. దీన్ని అప్పటి నెల్లూరు ఎమ్మెల్యే జొ. రెడ్డి ప్రారంభించారు. ఈ షెల్టర్ ప్రయాణీకులకు ఎంతగానో ఉపయోగ పడుతున్నది. కాని షెల్టర్ చుట్టు ప్రక్కల ప్రాంతాలు, లోపల చెత్త కుప్పలుగా నిండుకొని పోయివుంది. ఈ షెల్టర్‌ను శుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత పంచాయతీకి లేదా అని ఆ గ్రామస్థుల ప్రశ్న; సమాధానం సర్పంచ్ చెప్తాడా?

# పత్తాలేని రాపూరు డాక్టర్లు

**జిల్లావార్తలు**

రాపూరు మజరా గ్రామమైన సైదాదుపల్లెను అతిసార వ్యాధి పట్టి కుదిపేస్తున్నది. ఇప్పటి వరకు 250 మంది గ్రామస్తులు ఈ వ్యాధిసోకి వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందు తున్నారు. ఒక బాలుడు మరణించాడు. వ్యాధి ఇంతతీవ్రమైనా ఇంత వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు ఒక్కసారి కూడా ఈ గ్రామాన్ని సందర్శించలేదు. స్థానికంగా వుండే కొందరు ఆరోగ్య కార్యకర్తలు తాము ఇంతకు ముందు తీసుకొన్న శిక్షణతో సెలైన్లు పెట్టి పలువురు గ్రామస్తుల ప్రాణాలు కాపాడడం విశేషం.

మౌనంగా కూర్చొంటే - సమావేశాన్ని చూడను వచ్చిన ప్రజలు అధికారులను ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేసేశారు. సమావేశానికి వచ్చిన ఆత్మకూరు ఎమ్మెల్యే కొమ్మిలక్ష్మయ్య నాయుడు మాట్లాడుతూ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను ఎఫ్‌డిఆర్ నిధులతో మరమ్మత్తులు చేయను సర్పంచ్‌లు ప్రతిపాదనలు సమర్పించాలని కోరారు. తన నియోజకవర్గానికి 2 కోట్ల రూపాయల నిధులు ఈ పథకం క్రింద మంజూరైనట్లు చెప్పారు. మండలంలో జన్మభూమి క్రింద

తొరవ 8 పేజీలో

## అనంతసాగరం ఫించన్ల స్వాహా

అనంతసాగరం మండల రెవిన్యూ కార్యాలయంలో పనిచేసే ఒక గుమస్తా - మండలంలోని వృద్ధాప్య, వితంతు ఫించన్ల సొమ్ము మొత్తాన్ని హరించేశారని అలజడిగా వుంది. నీటిపారుదల సంఘాల ఎన్నికల సమయంలో వచ్చిన డిపాజిట్లు మొత్తాన్ని ఈ గుమస్తా ముందుగా ఆరగించాడట. దాన్ని రాబట్టడం కోసం ఆఫీసు సూపరింటెండెంట్ అతడి జీతం నుంచి కొంత, అతడి ద్వారా పంపిణీ కావలసిన ఫించన్ల సొమ్ములో నుంచి కొంత రాబట్టి, డిపాజిట్ మొత్తాన్ని ఖజానాకు జమ చేసేశాడు. ఫించన్లు పూర్తిగా ఇవ్వడానికి తన దగ్గర పైకం లేకపోవడంతో, కొందరికి ఇచ్చి, కొందరికి ఆపితే రచ్చ అవుతుందని భయపడి, ఆ గుమస్తా మహాశయుడు మొత్తం ఫించన్ల సొమ్మునే కైంకర్యం చేసేశాడు. వాటి కోసం వచ్చే వృద్ధులు, వితంతువులకు మాత్రం ప్రభుత్వం నుంచి డబ్బింకా రాలేదని చెప్పి త్రిప్పుకొంటున్నాడట.

ఎమ్మార్వో గారూ - ఏమిటీ దగా? మీ ఆఫీసులో మీ సిబ్బంది పేదలనోళ్లు కొడుతుంటే మీరు నిద్రపోతున్నారా? తప్పు - వెంటనే ఫించన్లు ఇప్పించండి; లేకుంటే మీరూ దొంగ క్రిందే లెక్కపడుతారు.

## సమావేశానికి వచ్చినవారు ప్రశ్నించారు

9 తేది జరిగిన అనంతసాగరం మండల సమావేశంలో పలు తమాషాలు చోటు చేసుకున్నాయి. మండలంలోని మహిళా సర్పంచ్‌లకు బదులుగా వారి భర్తలు, బంధువులు సమావేశానికి హాజరై, సభ్యులకు కేటాయించిన ముందు వరుసల్లో కూర్చొన్నారు. ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు సమావేశంలో


# స్మృత్యంజలి



జననం 10.7.'46

మరణం 20.1.97

## జక్కా సుజాత

పుణ్యమూర్తి దివ్య స్మృతికి అశ్రునివాళి

జక్కా రాధాకృష్ణా రెడ్డి (భర్త)

ఇ. కల్పన - మురళీ మోహన్
కె. అనురాధ - చంద్రశేఖర్ రెడ్డి
పూజిత, రోహన్, తేజ, మున్ని

జక్కా రంగా రెడ్డి, జె.కె. రెడ్డి,
జె.యస్. రెడ్డి, శివనారాయణ రెడ్డి
మరియు కుటుంబసభ్యులు

కలిచేటి బలరామిరెడ్డి (తండ్రి)

Roopa Ads Nlr Ph...

# చిరంజీవి చిత్రాలలో మణిశర్మకు ఛాన్స్!

యువ సంగీత దర్శకుడు మణిశర్మ తండ్రి వైఎస్. శర్మ 40 ఏళ్లుగా పలువురు సంగీత దర్శకుల వద్ద వయలనిస్టుగా పనిచేశారు. తండ్రిని స్ఫూర్తిగా తీసుకొని ఏరోజుకైనా మంచి చిత్రాలకు సంగీతం సమకూర్చాలని మణి అభిలషించేవాడు. యముడికి మొగుడు చిత్రం నుంచి తను నటించే అన్ని చిత్రాలకూ కీబోర్డ్ ప్లేయర్‌గా పనిచేసే శర్మ ఫాస్ట్ బీటింగ్ అంటే హీరో చిరంజీవికి ఎంతో ఇష్టం. అందువల్ల తన సోదరుడు నాగబాబు తాను హీరోగా నటిస్తున్న చిత్రానికి సంగీత దర్శకత్వం వహించే బాధ్యతను చిరంజీవి ఆయనకు అప్పగించారు. ఆయన చక్కని బాణీలకు పరవశించిన నిర్మాత అశ్వనీదత్ తాను చిరంజీవితో తీస్తున్న చిత్రానికి కూడా అవకాశం కల్పించారు. సురేష్ ప్రొడక్షన్స్ రామానాయుడు కూడా మణిశర్మకు తన చిత్రానికి సంగీతం సమకూర్చే బాధ్యతను కట్టబెట్టారు. ఒకేసారి రెండు చిరంజీవి చిత్రాలకు సంగీత దర్శకత్వం వహించడం చాలా ఆనందం కల్గిస్తున్నదని మణిశర్మ చెప్పారు.

**మద్రాసు సినిమా వార్తలు**

### గాయకుడైన సంగీత దర్శకుడు

టాలెంట్ ఉన్న సంగీత దర్శకుడు కోటి. ఈయనలో మంచి గాయకుడు దాగున్నా ఎవరూ ఇంత వరకు పాట పాడే అవకాశం ఇవ్వలేదు. గిల్లికజ్జాలు చిత్రం తీస్తున్న నిర్మాతలు రవికిషోర్, పొట్లూరి సత్యనారాయణ, దర్శకుడు ముప్పలనేని శివ - కోటిలో దాగున్న గాయకుణ్ని గుర్తించి పాడే అవకాశం ఇచ్చారు. `సరదాగా సినిమా కెళ్తే ట్యూ మొత్తం ఓణీలుంటే క్యాసిన్‌హై ' అనే కొంటె పాటను చిత్రతో కలసి కోటిపాడారు. ఈ పాటను నూతన రచయిత సురేంద్ర కృష్ణ వ్రాయడం విశేషం.

### ప్రేమకథలంటే కాజోల్‌కు ఇష్టమట

మెరుపు కలలు హీరోయిన్ కాజోల్‌కి కథలు, నవలలు అంటే చాలా ఇష్టం. తీరిక

తొరవ 11 పేజీలో



కన్నులకింపుగా జరిగిన సిఎం క్రీడోత్సవాల మార్చ్‌ఫాస్ట్

# రామోజీ మళ్లీ సినిమా తీస్తున్నారు!

చాలా రోజుల తరువాత ఉషాకిరణ్ మూవీస్ బ్యానర్‌పై చిత్ర నిర్మాణం మొదలయ్యింది. ఈ చిత్రానికి పాడుతా తీయగా అని పేరుపెట్టి, దర్శకునిగా క్రాంతి కుమార్‌ను ఎంపిక చేశారు. ఈ చిత్రంలో నలుగురు హీరోలు వినీత్, శివాజీ - రవితేజ, శేఖర్ - నటిస్తున్నారు. ఒకే హీరోయిన్ హీరా; ఆమె ప్రేమను పొందడం కోసం వీరు నలుగురూ పడరాని పాట్లు పడతారు. సుహాసిని, కోట శ్రీనివాసరావు, ఎవిఎస్, ఉత్తేజ్ ఇతర తారాగణం. చిత్రానికి మాటలు: గణేష్‌పాత్రో, పాటలు: సీతారామశాస్త్రి, సంగీతం: మహేష్, కెమెరా: హరి అనుమోలు సమకూరుస్తారు. నిర్మాత: సిహెచ్. రామోజీరావు. కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వపు బాధ్యతలను క్రాంతికుమార్ చేపడతారు.

### నగ్మా బంగళాలు

పూర్వపు హీరోయిన్లకు ఎంత బాగా గడించినా, దాన్ని దాచుకొనే తత్వమే వుండేదికాదు. కాని ఈ తరం హీరోయిన్లు డబ్బు దాచుకోవడంలో ముందుంటున్నారు. బొంబాయి నుంచి మకాం మార్చిన నగ్మా వివిధ కారణాల దృష్ట్యా మద్రాసులోనే స్థిరపడి పోయింది. అందువల్ల ఇక్కడి కొట్టివాక్కంలో అధునాతనమైన బంగళా నొకదాన్ని కట్టించు కొందామె. ఇందులో సకల సౌకర్యాలున్నాయి. కాని అది షూటింగ్‌లకు పోయి రావడానికి దూరంగా వుందని, భావించి అల్వార్‌పేటలో మరో బంగళాను నిర్మిస్తుందామె. పాత బంగళాను సినిమా షూటింగ్‌లకు అద్దెకిస్తానని ప్రకటించింది.

### అరుదైన గౌరవం

జాతీయ స్థాయిలో ఏ సినిమా వేడుక జరిగినా అందులో తెలుగువారి ప్రస్తావనగానీ, అసలు దక్షిణ భారతదేశపు ప్రాతినిధ్యం గానీ వుండేదికాదు. దీనివల్లే బెంగుళూరు, ఢిల్లీలో ఇంతకు ముందు జరిగిన అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలకు తెలుగు నటులు, నిర్మాతలు, దర్శకులు బహిష్కరించడం జరిగింది. ఈసారి ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలకు ముఖ్య అతిథిగా లబ్దప్రతిష్టుడైన నిర్మాత డివిఎస్ రాజును ఎంపిక చేయడం విశేషం. సినీ రంగ సమస్యల పరిష్కార కర్తగా, చలన చిత్రాభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా చిత్ర పరిశ్రమకు డివిఎస్ రాజు ఇంతకుముందు సేవలందించారు.

# గ్రీటింగ్స్ నుంచి వెడ్డింగ్ వరకు రాశి వన్నీ సూపర్ హిట్లే!

గడచిపోయిన యేడాదిలో తనకు అదృష్టం బాగా కలిసొచ్చినట్లు యువనటి రాశి చెప్పింది. "97లో `గ్రీటింగ్స్' నుంచి `వెడ్డింగ్' వరకు ఆల్ హిట్స్ అని గలగలా నవ్విందామె. గ్రీటింగ్స్ అంటే శుభాకాంక్షలు చిత్రమండీ; వెడ్డింగ్స్ అంటే ఏడాది చివరన విడుదలైన `పెళ్లిపందిరి'" వివరణ ఇచ్చిందామె. తెలుగులో నేను నటించిన అన్ని చిత్రాలూ విజయవంతం కాగా, తమిళంలో 7 సినిమాలకు గాను 5 బాగా ఆడినట్లు తెలిపింది. 98 కూడా కలసి వస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసింది.

### దాసరి ప్లానింగ్


తాను నటునిగా, దర్శకునిగా కమిట్ అయివున్న చిత్రాల షూటింగులను మే నెలాఖరుకు పూర్తి చేస్తానని దర్శకుడు దాసరి నారాయణరావు చెప్పారు. ఆ తరువాతప్రతి నెలా మొదటి 15రోజులు సినిమా పనులకి, మిగిలిన పక్షం రోజులు తెలుగుతల్లి పార్టీ కార్యక్రమాలకు వినియోగిస్తారట.

# వాణీవిశ్వనాథ్‌ను వ్యభిచారం నేరం క్రింద పట్టిచ్చిన సరిత!

మలయాళ నటుడు ముఖేష్‌ను పెళ్లి చేసుకొన్న నటి సరితకు అతనితో ఈ మధ్య సత్సంబంధాలు లేవు. మరో నటి వాణీవిశ్వనాథ్‌తో అతను సఖ్యతగా వుండడాన్ని జీర్ణించుకోలేక పోతున్నదామె. స్టార్‌నైట్ కార్యక్రమాల్లో పాల్గొనను దుబాయ్ వెళ్లిన ముఖేష్ - వాణీ విశ్వనాథ్‌లు ఒకే రూంలో కలసి ఉండగా పోలీసులకు పట్టించింది సరిత. దుబాయ్ చట్టం ప్రకారం అక్కడి హోటల్ యాజమాన్యం వీరిద్దరి చేతా లక్షా 25వేల రూపాయల అపరాధం కట్టించుకొని వదిలారట. భార్యగా తన తడాఖా చూపించిన సరితకు - భర్త ముఖేష్ విడాకులు పంపినా ఆశ్చర్య పోనక్కర లేదు.

### భానుచందర్ దురదృష్టం

సంగీత దర్శకుడు మాస్టర్ వేణు కుమారుడే హీరో భానుచందర్. స్వంతంగా చిత్రాలను నిర్మించినా అదృష్టం కలసి రాలేదు. కాని ఆయన తీసిన చిత్రాల్లో సంగీతం మాత్రం బాగుంది. ఇక నుంచి బయటి చిత్రాలకు కూడా సంగీతం సమకూరుస్తానని భానుచందర్ చెప్పాడు.

జననం: 5.12.1917 మరణం: 10.1.1998

## శ్రద్ధాంజలి

ఉన్నత విద్యకై విదేశాలకు వెళ్లిన నలుగురైదుగురు పాతతరం వారిలో ఒకడు, నిర్మొగమాటంగా వుంటూ ప్రభుత్వోద్యోగంలో ఉన్నతిని పొందిన నెల్లూరీయుడు

**నల్లపరెడ్డి రామరాఘవరెడ్డి గారు**

(N.R. Reddy), రిటైర్డ్ జాయింట్ సెక్రెటరీ, భారతప్రభుత్వం, ఢిల్లీ
10.1.1998 తేది స్వర్గస్తులైనారు.
వారి ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని ప్రార్థిస్తూ, శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

యేనుగ శ్రీనివాసులురెడ్డి
యేనుగ సీతారామరెడ్డి
యేనుగ జనార్దనకృష్ణారెడ్డి
యేనుగ అనంత పద్మనాభరెడ్డి
తిక్కవరపు కోదండరామరెడ్డి
పొన్నపోలు రాధాకృష్ణారెడ్డి
పొన్నపోలు రవికుమార్ రెడ్డి

# Shanvac-B

ఆర్. డిఎన్ఎ హెపటైటిస్ - బి వ్యాక్సిన్




## నిశ్శబ్ద హంతకికి నివారణోపాయం

## షాన్‌వాక్ - బి

**మానవ జాతి మనుగడకే ప్రమాదంగా పరిణమిస్తున్న ప్రాణాంతక వైరస్**



# హెపటైటిస్ - బి


అందుకు సులభతరమైన, చవకైన నివారణ - **షాన్‌వాక్ బి** వ్యాక్సిన్

**ఇప్పుడు నెల్లూరులోనూ లభిస్తుంది - ఏ డాక్టర్‌నైనా సంప్రదించండి!**

హెపటైటిస్ బి అనేది ఒక ప్రాణాంతక వ్యాధి. ఎయిడ్స్ కంటే త్వరగా వ్యాపిస్తుంది; ఎయిడ్స్ వలెనే ప్రాణం తీస్తుంది. భారతదేశంలో ఈ వ్యాధి వ్యాప్తి క్యాన్సర్ కంటే అధికంగా వుంది. 4 కోట్ల 50 లక్షల మంది భారతీయులు దీని బారినపడి వున్నారని అంచనా. ఈ వ్యాధి చికిత్సకు మందులు చాలా కొంచెం; అవీ భరించలేని ఖరీదైనవి. పేద, మధ్య తరగతి కుటుంబీకులకు ఆ చికిత్స అసాధ్యం. అట్లని వదిలేస్తే మరణం తప్ప వేరే గత్యంతరం లేదు.

అయితే వ్యాక్సిన్ ద్వారా దీన్ని నివారించుకొనే వీలు వుంది. ఇప్పటి వరకు విదేశాల నుంచి దిగుమతి చేసుకొనే ఖరీదైన వ్యాక్సిన్ మాత్రమే లభ్యమయ్యేది. ఇప్పుడు పూర్తి స్వదేశీ శాస్త్ర పరిజ్ఞానంతో, భారతదేశంలోనే ఈ వ్యాక్సిన్ ఉత్పత్తి చేశాం. విదేశీ వ్యాక్సిన్‌తో పోలిస్తే వెల చాలా స్వల్పం. చిన్న పెద్ద, బీద గొప్ప తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ హెపటైటిస్ బి వ్యాక్సిన్ వేసుకోవడం అవసరం. ఒకసారి వ్యాక్సిన్ చేయించుకొంటే తిరిగి జీవితకాలంలో ఆ వ్యాధి సోకదు. ఇది అంతర్జాతీయ ప్రమాణాలలో తయారైన భారతీయ ఉత్పత్తి; భారతీయులకు ప్రాణ ప్రదాయిని.





**శాంత బయోటెక్నిక్స్ ప్రైవేట్ లిమిటెడ్**

పి.బి. నం. 4; మేడ్చల్ - 501 401, హైదరాబాద్

టెలి: 91 - 8418 - 22922; ఫ్యాక్స్: 91 - 8418 - 22656